VISALAANDHRA VIJAYAWADA Phone No 876

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

700119

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: శనివారం జనవరి 12, 1957 ★ సంచిక 268

కురుక్షేత్ర సంస్కృత విశ్వవిద్యాలయం

కురుక్షేత్రం జనవరి 11

కురుక్షేత్ర సంస్కృత విశ్వవిద్యాలయానికి గాంధీ రాజేంద్రప్రసాదు నేడు శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రాచీనభారత అయిన సంస్కృతాన్ని అధ్యయనం చేయడం మనకు చాలా అవసరం అన్నారు.

వార్సాకు చౌ ఎన్ లై ప్రయాణం

లండన్, జనవరి 11

చైనాప్రధాని చౌ ఎన్ లై నేడు విమానంమీద మాస్కో నుంచి వార్సాకు బయలుదేరారని మాస్కో రేడియో ప్రకటించింది. చౌ ఎన్ లై అక్కడ వాంగరికి కూడా వెళతారు.

'బలమైన ప్రజాతంత్ర ప్రతిపక్షాన్ని నిర్మించేందుకు తోడ్పడండి'

ఆంధ్రప్రజానీకానికి ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ విజ్ఞప్తి

దేశాభివృద్ధికిపథకాన్నిసూచిస్తూ ఎన్నికల ప్రణాళిక ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, జనవరి 11

రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల్ని, తదితర ప్రజాతంత్ర పార్టీల, గ్రూపుల అభ్యర్థుల్ని అత్యధిక సంఖ్యలో గెలిపించి, పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలోను బలమైన ప్రజాతంత్ర ప్రతిపక్ష మేర్పడేటట్లు తోడ్పడవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది

ఈనెల 1 వ తేదీ నుండి 7 వ తేదీవరకు సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిన తన ఎన్నికల ప్రణాళికను నేడు విడుదల చేసింది

వ్యవసాయ భూములపై గరిష్ట పరిమితి 8 పటుంబ కుటుంబానికి మించి వుండరాదనీ, తదనుగుణ్యంగా హైద్రాబాదు కౌలుదారీ చట్టాన్ని సవరించాలనీ కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక కోరింది పారిశ్రామిక సంస్థల యాజమాన్యంతోనూ, ఆధునిక వ్యవసాయ పద్ధతుల పాటుతోనూ, అభ్యుదయ కరమైన పెండలైన పద్ధతుల ద్వారానూ భూస్వాములు సీలింగునుండి తప్పించుకొనేందుకు చేసే ప్రయత్నాలను కమ్యూనిస్టుపార్టీ నిరోధిస్తుందని స్పష్టంచేసింది ఇటీవలి కాలంలో భూములనుండి తొలగింపబడ్డ కౌలుదార్లకు తిరిగి ఆ భూములను యిప్పించాలనీ, భూస్వాముల అక్రమ కంపాలను రద్దుచేయాలనీ కోరింది పై సూత్రాలకనుగుణ్యంగా ప్రభుత్వం హైదరాబాదు కౌలుదారీ చట్టాన్ని సవరించి దాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తింపజేయాలని కోరింది

బంజరు భూములను వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు ఉచితంగా పంచాలని డిమాండు చేసింది.

రెండవ పంచవర్ష ప్రణాళికను నిజయితీగా అమలుపరిచి పెంచేందుకు కేటాయించిన ధనాన్ని ఎక్కువగా పై వర్గాల నుండి సేకరించాలనీ, నిజాం నవాబుకు కూలీగా యిచ్చే ధనాన్ని ఆపాలనీ, జాగీర్దార్లకు జమీందార్లకు యిచ్చే నష్టపరిహారాన్ని కొంతకాలం వాయిదా వేయాలనీ సూచించింది

పంటల తరుణంలో ప్రభుత్వం రైతులవద్ద గిట్టుబాటైన ధరలకు వ్యవసాయ సరకులు కొని నిల్వచేయాలనీ, రైతులు కనీసధరమయ్యే విత్తనాలు, ఎరువులు, పనిముట్లు వగైరా చౌకధరలకు సప్లయి చేయాలని కూడ కోరింది

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని వెంటనే అన్వయించేయాలనీ, భూస్వాములకు, పన్నీ వ్యాపారస్తులకు కాంట్రాక్టులనిచ్చే పాలి అప్పులను రద్దు చేయాలని డిమాండు చేసింది ఉచితంగా యిండ్ల స్థలాలను యిప్పించాలని కోరింది

ఇదిగాక, ప్రొడెక్షన్లు, పరిశ్రమల కార్మిక హక్కులు, ఆదివాసులకు పోడుకాయలు, అల్పసంఖ్యాకులకు రక్షణలు, ప్రజలకు విద్యా వైద్య సౌకర్యాలు, ప్రభుత్వయంత్రంలో తీసుకురావలసిన సంస్కరణలు వెంటలయిన విషయాల్లో రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ అనేక సూచనలు చేసింది పీటికొరకు పట్టుదలతో పోరాడ్డానికి పూనుకుంది ఈ కోర్కెలకోసం ఇతర ప్రజాతంత్ర పక్షాలతోను, గ్రూపులతోను వ్యక్తులతోను కలసి కృషి చేయడానికి సంసిద్ధత ప్రకటించింది

బలమైన ప్రతిపక్షం లేనందువలన పరిపక్వ పక్షంయొక్క అభివృద్ధి నిరోధక ప్రజావ్యతిరేక విధానాలు నిరాటంకంగా ఎలా సాగిపోతున్నాయో గత అనుభవమే తమకు చెప్తున్నదని హెచ్చరిస్తూ, రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ తన ఎన్నికల ప్రణాళికలో యీవర్గంది తెలుగుప్రజలకు యిలా విజ్ఞప్తి చేసింది

"ప్రజా సేవలో, అభ్యుదయకర ఉద్యమాల నిర్వహణలో కమ్యూనిస్టు పార్టీ ఎనలేని త్యాగాలు చేసింది అనేక వేలమంది పార్టీసభ్యులు తమ సర్వస్వాన్ని, చివరకు ప్రాణాలను సహితం అర్పించి అజాతశత్రువులైనారు ప్రభుత్వ యొక్కలాభేశాగాని, తుపాకీ గుండ్లుగాని పార్టీని భయపెట్టలేదు అనేక అగ్నిపరీక్షల్లో రాటు తేరి, యీనాడు మరల ఎన్నికలరీతిలో ప్రజలముందు నిలబడింది ఆంధ్ర ప్రజానీకం ఈఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను, పి డి ఎఫ్, తదితర ప్రజాతంత్ర పక్షాల అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించడం ద్వారా ప్రజాతంత్ర ఉద్యమానికి యితోధికబలం చేకూర్చుమని తద్వారా దేశంలోశాంతి, ప్రజాస్వామ్య, సోషలిస్టు శక్తుల బలపడి గెలుపొందడానికి తోడ్పడమని కమ్యూనిస్టుపార్టీ తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తోంది

(పూర్తిపాఠం, 2, 8 పేజీలలో వుంది)

ఆంధ్రలో ఆరు పార్లమెంటు స్థానాలకు సోషలిస్టుపార్టీ పోటీ

హైద్రాబాద్, జనవరి 10

సోషలిస్టుపార్టీ ఆంధ్రలో ఈ క్రింది ఆరు పార్లమెంటు స్థానాలకు పోటీచేయడానికి నిశ్చయించుకొన్నట్లు ప్రకటించింది విజయనగరం, పార్వతీపురం రెండు స్థానాలు, కరీంనగర్‌లో రెండు స్థానాలు, నిజామాబాద్‌లో ఒక స్థానం

18 శాసనసభా స్థానాలకుకూడా సోషలిస్టుపార్టీ పోటీచేస్తుంది

శాసనసభ స్థానాలలో ఏడుస్థానాలకు ఒక్క కరీంనగరు జిల్లానుంచే పోటీ చేస్తారు నిజామాబాదు జిల్లానుంచి విదుస్థానాలకు పోటీ చేస్తారు

జనరల్ నియోజకవర్గాలకే రాష్ట్ర కమిటీ, పార్లమెంటరీ కమిటీలు సంయుక్త సమావేశం జరిపి అభ్యర్థులను నిర్ణయిస్తారు

స్వతంత్రులను బలపరిచేవిషయాన్ని గురించి కూడా చర్చిస్తారు

నూతన బ్రిటిష్ ప్రధానిగా హెరాల్డ్ మాక్మిలన్

ఇప్పట్లో ఎన్నిక లుండవని ప్రకటన

లండన్, జనవరి 10

నిన్న రాజీనామా చేసిన సర్ అంథోనీ ఈడెన్ స్థానంలో హెరాల్డ్ మాక్మిలన్ బ్రిటిష్ ప్రధాన మంత్రిగా నియమించబడ్డారు

నేడు బ్రిటిష్ రాణి ఎలిజబెత్ సర్ విన్‌స్టన్ చర్చిల్‌తో కొత్త ప్రధానిగా నియమించవలసిన వారిని గురించి సలహాతీసుకొన్నారు తర్వాత హెరాల్డ్ మాక్మిలన్‌ను రాణి బకింగ్ హామ్ రాజభవనానికి పిలిపించారు

నూతన ప్రధాని వయస్సు 62 ఏళ్ళు ఫిబ్రవరిలో 63 వ ఏడు చొరబడుతుంది ఈయన ఈడెన్ ప్రభుత్వంలో ఛాన్సెలర్ ఆఫ్ ది ఎక్చెకర్‌గా పని చేశారు

మాక్మిలన్ నియామకాన్ని గురించి రాజభవనంనుండి వెలువడిన ప్రకటన ఇల్లా తెలుపుతోంది

"నేటి మధ్యాహ్నం రాణి పార్లమెంటు సభ్యులు హెరాల్డ్ మాక్మిలన్‌కు దర్శనం ఇచ్చారు ఆయనను ప్రధాన మంత్రిగానూ, ఖజానామంత్రిగానూ పనిచేయమని చెప్పారు.

"రాణిగారి ఆజ్ఞాన్ని మాక్మిలన్ అంగీకరించి, ఆ వుద్యోగం ఇచ్చినందుకు రాణిగారి చేతులు ముద్దుపెట్టుకొన్నారు"

హెరాల్డు మాక్మిలన్‌కు ఆహ్వానం పచ్చేవరకూ ప్రధానపదవి ఖాళీగా మాక్మిలన్‌కా అని కేతూహలంతో నుండి వర్గంగా వుంది ఈ సమస్యను కేల్చడంలో విన్‌స్టన్ చర్చిల్ సలహా బాగా పనిచేసినట్లు భావించబడుతూంది చర్చిల్‌కు బట్లర్‌మీదకన్న మాక్మిలన్‌మీద అభిమానం ఎక్కువ

రాణి ఈ విషయంలో కాలిస్బరీ ప్రభువు సలహాకూడా అడిగారు ఆయనకు మంత్రివర్గంలోనూ, కన్సర్వేటివ్ పార్టీలోనూ మంచి పేరుబడివుంది మాయజ్ సమస్యమీద ఈయన బట్లర్‌తో తగువుపడ్డారని చెప్తారు హెరాల్డ్ మాక్మిలన్ ఈడెన్ సూయజ్ విధానాన్ని అక్షరక్ష బలపరిచిన వ్యక్తి ఈయనను ప్రధానిగా నియమించడంవలన ఈడెన్ అనుసరించిన సూయజ్ విధానాన్ని కన్సర్వేటివ్ పార్టీ బలపరుస్తుందని భావించబడుతూంది

రాణి దర్శనం చేసి తిరిగి వచ్చాక మాక్మిలన్ పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ దేశంలో ఇప్పట్లో ఎన్నికలుండవన్నారు ఉంటే గెలుపు తమదేనన్నారు

తన మంత్రివర్గాన్ని ఎప్పుడు ఏర్పరచేదీ ఇంకా చెప్పలేనన్నారు

మాక్మిలన్ 1955 నుంచీ ఛాన్సెలర్ ఆఫ్ ది ఎక్చెకర్‌గా (ఆర్థిక శాఖా మంత్రి) పనిచేస్తున్నారు

ఈయన మధ్యలో ఒక్కమారుతప్ప 1924 నుంచీ పార్లమెంటు సభ్యుడుగా వుంటున్నారు రెండో యుద్ధకాలంలో విన్‌స్టన్ చర్చిల్ ప్రభుత్వంలో మొట్టమొదటిమారు మంత్రి అయ్యారు.

శ్రీ వెంకటయ్యగారికి మంత్రిపదవి?

ముఖ్యమంత్రి ఆహ్వానానికి ఆమోదం

విజయవాడ, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డిగారు తనమంత్రివర్గంలో చేరవలసిందిగా శ్రీ యస్ వెంకటయ్యగారిని (మాజీలోక్) ఆహ్వానించినట్లు, అందుకు వెంకటయ్యగారు ఆమోదించినట్లు రూఢిగా తెలుస్తున్నది

ఆచార్యరంగా గారితోనూ, వెలగపూడి రామకృష్ణగారితోనూ సంప్రదించినమీదట శ్రీ వెంకటయ్యగారు తన ఆమోదాన్ని నిన్నటంతిద్వారా ముఖ్య మంత్రికి తెలియపర్చారు

శ్రీ వెంకటయ్యగారు కర్నూలు జిల్లా నుంచి ఆంధ్రశాసన సభకు ఎన్నికయ్యారు పయ్యావుల కేశవ్ ఫ్యాక్టరీలో వుద్యోగిగా వుంటున్నారు

భూస్వాములపద్ద ఉన్నధాన్యాన్ని ప్రభుత్వం సేకరించాలి

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయకూలీ సదస్సు తీర్మానం

కంచర్లపాలెం, జనవరి 11

ధాన్యపు నిల్వలపై భూస్వాములకు స్పెక్యులేషన్ దార్లకు, మిల్లుయజమానులకు బ్యాంకులు ధారాళంగా యిస్తున్న రుణాలను తక్షణం ఆపుచేయించి వారివద్ద నున్న ధాన్యం నిల్వలను సేకరించి ప్రభుత్వమే ధాన్యం నిల్వలు ఏర్పాటు చేయాలనీ, చౌకడిపోలద్వారా ఆహారధాన్యాలను గ్రామీణ, పట్టణ పేదప్రజలకు విరివిగా సరఫరా చేయాలని గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ సదస్సులో తీర్మానించారు.

ఆహారధాన్యాల ధరలను ఇంతవరకు అదుపులో పెట్టలేకపోయినందుకు ప్రభుత్వంపట్ల తీవ్ర నిరసన తెలియజేశారు చౌకడిపోలద్వారా రూపాయికి మూడుశేర్ల చొప్పున బియ్యంగాని, జొన్నశేర్ల చొప్పున జొన్నలుగాని అమ్మించడానికి ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవాలని కోరారు

సదస్సు ఆమోదించిన తీర్మానంలో ఇంకా ఈ విధంగా వుంది

"కేంద్ర ప్రభుత్వ నిల్వలనుండి ఆహారధాన్యాలను విడుదల చేస్తామనీ, అందుచేత ధరలు తగ్గుతాయనీ కేంద్ర మంత్రులు పదేపదే ప్రకటనలు చేస్తున్నా ఇంతవరకు ధరలు తగ్గలేదు ధాన్యం ధరలతోపాటు యితర దినుసులు వస్తువుల ధరలుకూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి ప్రస్తుతం ధాన్యం బస్తా రు 28/- కొన్నలు రు 45/- అమ్ముతున్నారు ధాన్యం నిల్వలపై బ్యాంకులు ధారాళంగా అప్పు లివ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఈ అవకాశం తీసుకొని మిల్లు యజమానులు, స్పెక్యులేషన్ వ్యాపారస్తులు భూస్వాముల విపరీతంగా రుణాలను తీసుకొని ధాన్యాన్ని విపరీతంగా కొనివేసి నిల్వలు చేస్తున్నారు ఇతర ప్రాంతాలకుకూడా ధాన్యం ఎగుమతి అవుతున్నది ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి దీనితో గ్రామీణ, పట్టణ పేదప్రజలు, మధ్యతరగతి ప్రజలు ఆహార ధాన్యాలను కొనలేక మిక్కిలి ఆందోళన చెందుతున్నారు ధరల పెరుగుదల నివారణే విషయం గురించి ప్రభుత్వం యింతవరకు ఎట్టి నిశ్చయమైన చర్య తీసుకోలేదు

"గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఈ సంవత్సరం రూపాయి పాటలా కూలీరేటుకంటె పెరగలేదు కరువు మాసాలలో అప్పులు దొరకక అనేక బాధలకు గురై ఇప్పుడీ అధిక ధరలకు ఆహార ధాన్యాలు కొనుక్కోలేక పోతున్నారు పట్టణ పేద ప్రజలు కూడా తల్లడిల్లుతున్నారు

"అందుచేత ప్రభుత్వం వెంటనే మిల్లు యజమానుల నుండి భూస్వాములనుండి ధాన్యం సేకరించి తానే ధాన్యం నిల్వలు చేయాలి రూపాయికి మూడు శేర్ల చొప్పున బియ్యంగాని, జొన్నశేర్ల చొప్పున జొన్నలుగాని గ్రామీణపట్టణ పేద ప్రజలకు సరఫరాచేయాలి ధాన్యపు నిల్వలమీద భూస్వాములకు స్పెక్యులేషన్ వ్యాపారస్తులకు అప్పులు వెంటనే ఆపుచేయాలి ప్రభుత్వ ధాన్యం నిల్వలను మార్కెట్‌లో విడుదలచేసి ధాన్యపుధరలను అదుపులో పెట్టాలి."

తీర్మానాన్ని శ్రీ గుంటూరు బాపయ్యగారు ప్రతిపాదించారు చర్చానంతరం సదస్సులోనూ పై తీర్మానాన్ని ఆమోదించారు (వి వి)

గుంటూరు రైస్‌మిల్లు వివాదం

పరిష్కారానికి తిరిగి లేబర్ కమిషనర్ ప్రయత్నం

హైద్రాబాద్, జనవరి 11

గుంటూరు రైస్‌మిల్లు యజమానులకూ కార్మికులకూ ఏర్పడిన తగాదాను పరిష్కరించడానికి లేబర్ కమిషనర్ ఇంతవరకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయనీ అయినా ఆయన తిరిగి పరిష్కార ప్రయత్నం కోసం ఈ నెల 16 వ తేదీన గుంటూరు వెళుతున్నారనీ కార్మిక మంత్రి శ్రీ బల్లారి బసవరాజుగారు నేడు పత్రికల వారికి తెలిపారు

ఈమధ్యకూడా ఆయన ప్రయత్నాలు విఫలమైతే తానీనెల 20 వ తేదీన గుంటూరు వెళ్లి స్వయం పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు

ఈ వివాదం పోలీసులు జోక్యం కల్పించుకోనవద్దని వ్యాయామా అని విలేఖరులు ప్రశ్నించగా అదితగుని పరిస్థితి సమస్యగా దని ఆయన చెప్పారు ఆ విషయాన్ని గోపాల రెడ్డిగారిని అడగమని చెప్పారు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు రైసు మిల్లులకు కొత్తవనివారిని తెస్తున్న విషయమై ప్రస్తావించగా కొత్తగా వచ్చే పని వారికీ జాతీయ కాంగ్రెసుకూ సంబంధం ఏమీలేదని ఆయన చెప్పారు (వి వి)

కొత్త బ్రిటిష్ ప్రధాని

భారతీయ వర్గాల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 10

బ్రిటనుకు కొత్త ప్రధానిగా హెరాల్డ్ మాక్మిలన్ నియమితులైనందుకు ఇక్కడి రాజకీయవర్గాలవారు సంతృప్తి వెల్లడిస్తున్నారు

అయితే ఈడెన్ స్థానే బట్లర్ ప్రధాని అవుతాడని ఆశించగా మాక్మిలన్ నియమితులు కావడం కొంత ఆశ్చర్యం కలిగించింది

మాక్మిలన్‌కి భారతీయ విధానాలు బాగా తెలుసు నంటున్నారు

ఈడెన్ రాజీనామా తనకు ఆశ్చర్యం కలిగించలేదని లంక ప్రధాని బండారునాయకే అన్నారు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుకమిటీ ఎన్నికలప్రణాళికపూర్తిపాఠం

1956 సంవత్సరం 1 వ తేదీన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు కలిసినమై ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించడంతో, కోట్లాది తెలుగు ప్రజల చిరకాల కాంక్ష అయిన ఆంధ్ర జాతీయైక్యత సిద్ధించింది.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి తెలుగు ప్రజలంతా కంకణం కట్టి పనిచేస్తారు. నలభై సంవత్సరాల ప్రజాందోళన, అనేక పోరాటాలు, అనేక త్యాగాల ఫలితంగా సిద్ధించిన మూడవ రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసుకోవాలని యావదాంధ్ర ప్రజలు ఉవ్విళ్ళూరుతున్నారు.

అయితే ఆంధ్రజాతీయైక్యత నేటికీ పరిపూర్ణం కాలేదు. మైసూరు రాష్ట్రంలోఉన్న కోలార్ మొదలుగల తెలుగు మెజారిటీ ప్రాంతాలు, నీరిపరంచ, దక్షిణ బస్తర్, కర్నూలిమిడి మొదలగు తెలుగు ప్రాంతాలు ఇంకా ఆంధ్రప్రదేశ్ కలుపబడే వుండిపోయాయి. మనకూ, ఇరుగుపొరుగు రాష్ట్రాలకూ మధ్య నున్న కనిపెట్టు తగాదాలను న్యాయమైన విధంగా పరిష్కరించుకోవలసి వుంది.

మూడవ ఆంధ్రప్రదేశ్‌లో దున్నేవాడికి భూమిపైహక్కు అభించాలి వ్యవసాయాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధి జరగాలి ప్రజల జీవనప్రమాణం పెరగాలి. ప్రజాతంత్ర హక్కులు, పౌరహక్కులు విస్తృతమవాలి నిరుద్యోగం నిర్మూలింపబడాలి ప్రజలందరికీ విద్యా, వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావాలి తద్విధంగా ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖంగా అభివృద్ధిచెంది ఆంధ్ర ప్రజల చిరకాల కాంక్షలు నెరవేరాల్సివుంది.

ఇట్టి పరిస్థితుల్లో 1957 ఫిబ్రవరి 25, మార్చి 15వ తేదీల మధ్య యావద్భారత దేశంలో రెండవసారి జనరల్ ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణాలో కలిసి ఆంధ్రప్రాంతంలో కూడ ఎన్నికలు జరగాలన్న ప్రజాందోళనను కేంద్రప్రభుత్వం తిరస్కరించి, తెలంగాణాలో మాత్రమే అసెంబ్లీ ఎన్నికలు జరుపుతోంది. పార్లమెంటుకు మాత్రం ఉభయప్రాంతాల్లో ఎన్నికలు జరుగుతాయి.

మూడవరాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జరుగుతున్న యీ ఎన్నికలకు అత్యంత ప్రాముఖ్యతవుంది పాలక వర్గపార్టీ అయిన కాంగ్రెసు తాను ప్రజలకుచేసిన వాగ్దానాలను ఎంతమేరకు అమలుజరిపి తీ, ఏవిధంగా పరిపాలన సాగిస్తున్నదీ ప్రజలు పరిశీలిస్తారు అనేవిషయం, కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రజాతంత్ర పక్షాలు ప్రజలకుచేసిన వాగ్దానాలు అమలుజరగేటట్లు చేయడానికి కానున్న పథకాల్లో మా, బయటా ఏవిధంగా కృషిచేసింది తెలిపిస్తాయి వివిధ పార్టీల రాజకీయ విధానాలపై తీర్పు చెప్పే అవకాశం యీ ఎన్నికల్లో ప్రజలకు అభిస్తోంది ఏ విధాన సమర్థించడంవల్ల ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదో స్పష్టంగా తెలియజేసే అవకాశం వారికి కల్గుతోంది

ఈ దృష్టితోనే కమ్యూనిస్టుపార్టీ గతంలో తాను అనుసరించిన, యిక ముందుకూడా అనుసరించదలచుకున్న విధానాన్ని మరొకసారి యీ ప్రణాళిక ద్వారా ప్రజల ముందుంచుతోంది.

భూసంస్కరణలు

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయదేశం మొత్తం జనాభాలో అత్యధిక సంఖ్యాకులు రైతులు, కూలీలు అందుచేత వ్యవసాయం అభివృద్ధి చెందాలన్నా, పరిశ్రమలు పెంపొందాలన్నా, విద్య, విజ్ఞానం విస్తరించాలన్నా రైతాంగ ప్రజల కొనుగోలుశక్తి పెరగాలి ప్రస్తుత భూస్వామ్య విధానం నిర్మూలింపబడాలి ఇందుకు వ్యవసాయ సంస్కరణలెంతో అవసరం

హైద్రాబాదు ప్రభుత్వం 1950లో చేసిన భూసంస్కరణలచట్టం కౌలుదార్లను, చిన్న రైతులను భూస్వాముల దోపిడీనుంచి కాపాడ తగిన రక్షణలను కాని, భూస్వాములకు దానిని ప్రభుత్వం అమలు జరపడంలేదు యీకాలములను రద్దు చేసి, తరతరాలుగా సాగుచేస్తున్న రైతులకు ఈకాం భూములపై పట్టా లిస్తామని వాగ్దానంచేసిన కాంగ్రెసు ప్రభుత్వం ఈకాంరైతులు హక్కులను రద్దుచేసే చట్టాన్ని తీసుకొచ్చింది లక్షల యకరాల ఈకాం భూములపై రైత్వారీ పట్టాలు రైతులకు కాకుండా ఈకాందార్లకు యివ్వబడుతున్నాయి

ఆంధ్ర కాసవసభలో జరిగిన కృషి ఫలితంగానూ, బయట రైతుకూలీ సంఘాలు సాగించిన ఆందోళన, పోరాటాల ఫలితంగానూ బంజరు భూములను పేదలకు ఉచితంగా పంచాలని కమ్యూనిస్టు సభ్యుని తీర్మానం ఆంధ్ర కాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదింపబడింది ఆజాడు అధికారంలోవున్న ప్రకాశం మంత్రివర్గం యీ దిశగా తొలి చర్యలు కొన్ని తీసుకున్నప్పటికీ 1955 లో అధికారానికి వచ్చిన గోపాలరెడ్డి మంత్రివర్గం ఆ తీర్మానాన్ని బుట్ట దాఖలు చేసింది పైగా ఎంతో కాలంగా సాగుచేసుకొంటున్న కొలాయి జమీందార్లకు పోటీగా రాజకీయ కాంక్షలను రైతులను రెచ్చి కొలాయి జమీందార్లను భూములనుండి తొలగించుతోంది

ఇంకేకాదు, ఆంధ్ర పాంతంలోని కృష్ణా-గోదావరి లంక భూములను వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు ఎంతో కాలంగా కోఆపరేటివ్ సంస్థల ద్వారా సాగుచేసు కొంటూంటే, ఆ భూములలోనూడవకుండకుండు ప్రభుత్వం తీసుకొని, బహిరంగవేలం (హరాజు) ద్వారా పాటకు పెట్టడానికి పూనుకొంది

గోపాలరెడ్డి మంత్రివర్గం రెండవ పంచవర్ష ప్రణాళిక లో చెప్పబడిన భూసంస్కరణలను వ్యతిరేకిస్తూ, వ్యవసాయ భూములకు గరిష్ట పరిమితిని నిర్ణయించకూడదని బహిరంగంగా ప్రకటించింది

తెలంగాణాలో న్యాయమైన రుణ విమోచన చట్టాన్ని ప్రభుత్వం అమలు జరపడంలేదు రెండోవైపు సామాన్య రైతాంగానికి అప్పులు, వ్యవసాయ పనిముట్లు, యెరువులు, విత్తనాలు తగినంతగా సప్లయిచేయడం లేదు అందువల్ల రైతాంగం యిప్పటికీ రుణదాతల ప్రాబల్యం క్రిందనే ఉంటున్నది రెండవపంచవర్ష ప్రణాళిక కాలంలో గ్రామీణ పరతతి జరిపించటానికి కృషి సల్పింది తత్ఫలితంగా హైద్రాబాదు కౌలుదార్ల చట్టాన్ని తదనుగుణ్యంగా సవరించాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతూంది పారిశ్రామిక సంస్థలకేనూ, అధిక వ్యవసాయ పద్ధతుల సాధనకోసం సంఘాలు ఏర్పరచుకోవడం, భూమి లేని పారిశ్రామిక భూమిపై హక్కు అభించేందుకు పోరాడుతుంది

వ్యవసాయ భూములపై సీలింగు పెట్టాలని, సీలింగుకి కటుంబ కమతాలకు మించివుండరాదని, హైద్రాబాదు కౌలుదార్ల చట్టాన్ని తదనుగుణ్యంగా సవరించాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతూంది పారిశ్రామిక సంస్థలకేనూ, అధిక వ్యవసాయ పద్ధతుల సాధనకోసం, దున్నే వారికే భూమిపై హక్కు అభించేందుకు పోరాడుతుంది

వ్యవసాయ భూములపై సీలింగు పెట్టాలని, సీలింగుకి కటుంబ కమతాలకు మించివుండరాదని, హైద్రాబాదు కౌలుదార్ల చట్టాన్ని తదనుగుణ్యంగా సవరించాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతూంది పారిశ్రామిక సంస్థలకేనూ, అధిక వ్యవసాయ పద్ధతుల సాధనకోసం సంఘాలు ఏర్పరచుకోవడం, దున్నే వారికే భూమిపై హక్కు అభించేందుకు పోరాడుతుంది

వ్యవసాయ భూములపై సీలింగు పెట్టాలని, సీలింగుకి కటుంబ కమతాలకు మించివుండరాదని, హైద్రాబాదు కౌలుదార్ల చట్టాన్ని తదనుగుణ్యంగా సవరించాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతూంది పారిశ్రామిక సంస్థలకేనూ, అధిక వ్యవసాయ పద్ధతుల సాధనకోస

ఆంధ్రప్రజల సర్వతోముఖాభివృద్ధికి కమ్యూనిస్టుపార్టీ పథకం

(2వ పేజీ తరువాయి)

శీఘ్ర సంక్షోభానికి గురి చేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా వ్యతిరేకించుతుంది ఈ క్రింది ప్రధాన లక్ష్యాలకై పోరాడుతుంది

పేద కార్మికులకు సరసమైన ధరలకు నూనె, రంగులు సరఫరా చేయాలి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇందుకు ప్రస్తుతమున్న నూనెమిల్లుల పుష్టిని అభివృద్ధి గావించాలి గ్రాత్తవాటిని అదనంగా నెలకొల్పేందుకు పూనుకోవాలి

కార్మికులకు నూలు కన్నైనా అవసర వస్త్రములను కొనుక్కొనేందుకు ధన సహాయాన్ని, సరఫరా సౌకర్యాలను కలుగ చేయాలి

పారిశ్రామికులు, సహకార సంస్థలు ఉత్పత్తిచేసే సరుకులకు మార్కెటింగు సౌకర్యాలను కలుగచేసి, అవి విదేశాలయ్యే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి

ప్రస్తుతమున్న చేనేత సహకార సంస్థలు కార్మికుల అభివృద్ధికి, చేనేత పరిశ్రమ రక్షణకు ప్రధానంగా పని యోగపడేట్లు వాటిని ప్రజాతంత్ర మెయర్చి పునర్నిర్మించాలి అవిలేని చోట్ల కొత్తగా నెలకొల్పి, చేనేతపరిశ్రమ కంతటికి సహకారాధ్యమాన్ని విస్తరింపజేయాలి

చేనేత పరిశ్రమను మరింత సంక్షోభానికి గురిచేసే మరమగ్గాల స్కీమును ప్రస్తుతానికి అమలుజరపకుండా వాయిదా వేయాలి

గీత కార్మికులు

ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతాలలో లక్షలాది గీత కార్మికులున్నారు వీరు దారుణంగా, అస్థిరంగా అతి హీన స్థితిలోవున్నారు వెనుకటిఆంధ్ర రాష్ట్ర ప్రాంతంలో అమలు జరిగిన మద్యనిషేధ చట్టం పూర్తిగా విఫలమైంది ఈ చట్టం కారణ గీత కార్మికులు మరొక జీవనోపాధిలేక అల్లాడి పోతున్నారు అంతేగాకుండా మద్యనిషేధ చట్టాన్ని అమలు జరిపే పేరుతో పోలీసు నిర్బంధాలు, అక్రమ చర్యలు అమలు జరుగుతున్నాయి వేలాది గీత కార్మికులు జైళ్లలో నిర్బంధింపబడుతున్నారు

తెలంగాణా ప్రాంతంలో పెద్ద మస్తాజర్ల (అబ్కారీ, కంట్రాక్టర్లు) దౌర్జన్యాలకు గీతకార్మికులు గురి అవుతున్నారు గీసే వారిపే పెట్టుపై హక్కును సంక్రమింప జేస్తామన్న కాంగ్రెసు ప్రభుత్వపు మాటలు నీటిమాటలుగానే వున్నాయి

గీత కార్మికుల, తదితర పేదప్రజల ఆర్థిక, సాంఘిక అభివృద్ధి జరగనిచో మద్యనిషేధం జయప్రదం కాకపోగా దన్న సత్యాన్ని మనం చూస్తున్నాం అందుచే ఆంధ్రప్రాంతంలో మద్య నిషేధచట్టాన్ని రద్దు చేయాలనీ తెలంగాణా ప్రాంతంలో అమలు జరపరాదనీ, ముస్తాజర్ల పద్ధతిని రద్దు గావించి కాటి, యీతచెట్లను గీసుకొనే హక్కును గీతకార్మికులకే సంక్రమింప జేయాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతోంది గీతకార్మికుల న్యాయమైన హక్కులకోసం పోరాడుతుంది

ఆదిమజాతులు

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని లక్షల మంది కోయ, గోండు, కొండరెడ్డి, చెంచుమున్నగు ఆదిమజాతులున్నారు వీరి అభివృద్ధికోసం, రక్షణకు గాని ప్రభుత్వం చేసిన కృషి అతిస్వల్పం విద్యా వైద్య సౌకర్యాలుగాని, రహదార్లుగాని, ఇండ్ల వసతులుగాని యీ ప్రాంతాలలో దాదాపు శూన్యమనే చెప్పాలి పైగా అటవీ చట్టాలవల్లా, అటవీశాఖ ఉద్యోగులవల్లా వీరు హింసించ బడుతున్నారు బయటి ప్రాంతాలనుండి వచ్చే వ్యాపారులు, కంట్రాక్టర్లు (మసాదార్లు) వీరిని అతి దారుణంగా దోచుకుంటున్నారు తెలంగాణా పోరాట కాలంలో కోయ ప్రజల అతి దారుణమైన కాంసాకాండకు గురి అయ్యారు

ఈ ఆదిమవాసుల అభివృద్ధికి కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా కృషిచేస్తుంది. బయటనుండి వచ్చే వ్యాపారులు కంట్రాక్టర్లు వీరిని దోచుకోకుండా రక్షణకల్పించాలనీ, వారికి న్యాయమైన ధరలు రాబడానికి సహకారసంఘాలను స్థాపించాలనీ మసాదారీ విధానాన్ని రద్దుచేయాలనీ, విద్యా వైద్య సౌకర్యాలకై ఇతోధికంగా చర్యలు తీసుకోవాలనీ, కారివారి భూములలోనే విద్యాబోధన జరగాలనీ, స్థానికసంస్థలలో జనాభా మేరకు ప్రాతినిధ్యం కల్పించాలనీ కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది

అభివృద్ధి ప్రణాళికలు

సామాజిక అభివృద్ధి ప్రణాళికలు, జాతీయ విస్తరణ కేంద్రాల లక్ష్యం మంచిదే. కాని ఆ లక్ష్యానికి అనుగుణంగా ఆచరణ వుండడం లేదు ప్రభుత్వం కేటాయించేధనంలో ఎక్కువ మొత్తాలు అధికార బృందానికి, నిర్వహణ ఖర్చులకు వినియోగింపబడుతున్నాయి బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం కొనసాగుతున్నాయి ఈ అభివృద్ధి కేంద్రాలలో ఏర్పాటు చేయబడే పథకాలు సంఘాలు అధికారంలోవున్న కాంగ్రెసు పార్టీ ప్రతినిధులతోనో, వారి అనుయాయులతోనో నింపబడుతున్నాయి ఈ కారణాలవల్ల ప్రజానీకం నీటి పూర్తి ప్రయోజనాన్ని పొందలేకపోతున్నారు ఈ పథకాలలో జరిగే అక్రమాలను, లోపాలను తొలగించడానికి కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తుంది ప్రజానీకానికి నీటి కలను ఎక్కువ ప్రయోజనం కలిగేటట్లు పాటు పడుతుంది

అల్ప సంఖ్యాకుల హక్కులు-రక్షణలు

ఆంధ్ర ప్రదేశ్‌లో ఇతర భాషలు మాట్లాడే ప్రజలు ముఖ్యంగా ముస్లింలు గణనీయమైన సంఖ్యలో వున్నారు వారిభాషా సంస్కృతులకు, విద్యాభివృద్ధికి ప్రభుత్వం తగురక్షణలు కల్పించాలని, వారిహక్కులను కాపాడుకూడా వారిలో ఎట్టి అనుమానాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది అందుకు యీ దిగువ సూచనలు చేస్తుంది

హిందీ, ఉర్దూ భాషలు మాట్లాడే అల్పసంఖ్యాక ప్రజలు గణనీయమైన సంఖ్యలోవున్న ప్రాంతాల్లో హిందీ, ఉర్దూ భాషల బోధనకు కళాశాలల్లో అవకాశం కల్పించాలి హైదరాబాదు నగరంలో మాదిరిగా హిందీ, ఉర్దూ మాట్లాడే ప్రజలు నివసించే ప్రదేశాలలో పురపాలక సంఘాలలోను, స్థానిక కోర్టులలోను జరిగే దైనందిన కార్యకలాపాల్లో హిందీ, ఉర్దూ భాషలకు తగిన స్థానమివ్వాలి హిందీ, ఉర్దూలలో ప్రాచీన దస్తూరులను కూడా ప్రభుత్వం స్వీకరించాలి

ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగుల పాలు గుర్తుస్తాలు, చిన్నవ్యాపారులమున్నగు మధ్యతరగతి ప్రజల జీవితం ఒడుదుడుకులతో నిండివుంది జీతాలు తక్కువగా ఉండటంవల్ల, అధిక ధరల వల్ల జీవనవ్యయం ప్రమాణం పెరిగిపోవడం, ఇదివరకున్న జీవనస్థితికి ఉద్యోగాలు దొరకకపోవడం మున్నగు సమస్యలు వీరిని పదాకెక్కాడు తున్నాయి వివిధ ప్రభుత్వ కమిషన్లు సిఫారసులు చేసినజీతాలను ప్రభుత్వోద్యోగులకు గాని ఉపాధ్యాయులకు గాని ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకోలేదు భూమి కమతాల లెక్కలను తయారు చేయడం మున్నగు అదనపు పనులు తగినివస్తుడు కూడా జీతాలు పెంచకపోవడం, ధరల పెరుగుదలకు అనుగుణ్యంగా కరువుభత్యాలు పెంచకపోవడంవల్ల చిన్న ఉద్యోగుల గ్రాసాదోద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది పై పెచ్చు పాలకవర్గ పార్టీ అయిన కాంగ్రెసు ఈ ఉద్యోగ బృందాన్ని తన రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం అవిధంగా ఉపయోగపడడానికి నిరాకరించే ఉపాధ్యాయులు, ఉద్యోగుల మున్నగు వారిని దూరపు ప్రాంతాలకు బదిలీ చేయడం, భర్తరపు చేయడం సర్వసాధారణమై పోయింది

పూర్వం ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాలలో ఉద్యోగుల కేటాయింపుకొరకు ప్రత్యేకంగా గోదావరి లోయ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి తెలంగాణా జిల్లాలలో పనులు ప్రయోజనకారి ఆదాయాన్ని తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేకించాలి తెలంగాణాలో యూనివర్సిటీ కళాశాల, టెక్నికల్ కాలేజీలలో ఇప్పటికున్న సీట్లసంఖ్య తగ్గకుండా అవసరమైన అదనపు సీట్లను తెలంగాణా విద్యార్థులకు ప్రత్యేకించాలి విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలి జనాభాదామాటి ఉద్యోగాలలో మూడవ వంతు సంఖ్యను తెలంగాణా కు కేటాయించాలి

విద్యా, వైద్య సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ విద్య విషయంలో చాలా వెనుకబడియున్నది మొత్తం జనాభాలో 100 కి 12 మంది మాత్రం చదువు వచ్చినవారున్నారు స్త్రీలలో చదువుకున్నవారు 100 కి 5 మాత్రమే ప్రాథమిక పాఠశాలలూ లేనట్టి వందలాది గ్రామాలున్నాయి సగం దేశి పాఠశాలలు 50000 జనాభాకు ఒకటి చొప్పున ఉన్నాయి మాధ్యమిక పాఠశాలలు లక్షన్నరకు ఒకటి చొప్పున మాత్రమే ఉన్నాయి టెక్నికల్ కాలేజీలు, వృత్తి కళాశాలలు మున్నగునవి తగినన్నివేవు తెలంగాణా ప్రాంతంలో ఇవి మరీ తక్కువగా వున్నాయి ప్రతి సంవత్సరం చాలమంది విద్యార్థులు సీట్లుకొరతతో బాధపడుతున్నారు విద్యావిధానం మిక్కిలి లోపభూయిష్టంగా ఉండటమేగాక, ప్రభుత్వం ఉన్నత విద్యాభ్యాసానికి ఎక్కువ అవకాశాలను కల్పించుటలేదు ఇందు మూలంగా ప్రాజెక్టులు, పరిశ్రమలు మున్నగునాటికి టెక్నీషియన్లు, ఇంజనీర్లు మొదలగువారు లేక ఎన్నో స్కీములు అమలుకు రాకుండా పోతున్నాయి

వైద్యం, ఆరోగ్యపరమైన పరిస్థితి మరింత అధ్వాన్నంగావుంది సుమారు 31 వేల జనాభాకు ఒక వైద్యశాల, 26 వేల జనాభాకు ఒక డాక్టరు చొప్పున వున్నారు వున్న వైద్యశాలల్లో కూడ తగినన్ని మందులు ఇతరసాధనసామగ్రి లేవు పెద్దవైద్యశాలల్లో సైతం ఎక్స్‌రే మొదలగు ఆధునిక పరికరాలు లేవు ఈ లోపాలవల్ల అంటు వ్యాధులను ఇతర జబ్బులను అరికట్టడం అసాధ్యమవుతోంది. ఉన్న వైద్య సదుపాయాలు కూడ వ్యవసాయ కూలీలు, పట్టణ కార్మికులు మున్నగు పేదవారికి ఉపయోగ పడడం దుర్లభంగా వుంది

కాబట్టి విద్యా, వైద్య సౌకర్యాల కొరకు ప్రభుత్వం యీ క్రింది చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది

మొత్తం విద్యావిధానాన్ని జాతీయ ప్రయోజనాలకనుగుణ్యంగా మార్చవలసి యాలి ఇంజనీరింగు, వైద్యం మున్నగు వృత్తి విద్యలకు సంబంధించిన సాంకేతిక కళాశాలలను, స్కూళ్ళను విరివిగా స్థాపించాలి మూడవ ఫారం వరకు నిర్బంధ ఉచిత విద్యను నేర్పాలి కనీసం ప్రతి రెవిన్యూఫికాక్ (నిర్దారక పాలెగాడు)కు ఒక హైస్కూలు పెట్టాలి ఒక్క కాలేజీకూడా లేని జిల్లాలలో కనీసం జిల్లాకొక కాలేజీ నయినా పెట్టాలి విశ్వవిద్యాలయాలలో విద్యాబోధన, ప్రభుత్వ కార్యాలయాలలో కార్యకలాపాలు తెలుగులోనే జరగాలి ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోరాదు

స్త్రీల విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి జరపాలి

సంగీతం, సాహిత్యం, నాట్యం, చిత్రకళ, వాస్తుకళ మున్నగు జాతీయ ప్రభుత్వం ప్రోత్సహించాలి.

కనీసం ఫిక్కాకు ఒకటి చొప్పున ప్రముఖ కేంద్రంతో కూడిన వైద్యశాలను పెట్టాలి మూసి పేటలలో అంటు వ్యాధుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి గ్రామాలు, పట్టణాలలో మంచినీటి సౌకర్యాలను వృద్ధి చేయాలి

ప్రభుత్వ యంత్రం-స్థానిక స్వపరిపాలన

ఈ నాడు ప్రభుత్వ యంత్రం బురాక్రాటిక్ (నిరంకుశ) పద్ధతులలో నడుస్తున్నదనే విషయం ప్రతివారికి తెలిసినదే బ్రిటిష్ ప్రభుత్వంయొక్క వారసత్వంగా సంక్రమించిన యీ యంత్రం, అశ్రితపక్షపాతానికి, బంధుప్రీతికి, లంచగొండితనానికి, అనవసర కాలహరణానికి (రెడ్ టేప్) ఆలవాలమైనది చట్టాలలోని మంచి విషయాలుకూడా అమలు జరగకుండా ఉండడానికి ఒక ముఖ్య కారణం ఉద్యోగ బృందంలో హెచ్చుభాగం భూస్వామ్య వర్గాలకు అనుకూలంగా ఉండటం, ఆ వర్గాలనుండే రావడం ఇంతే కాక ప్రభుత్వం బాదాపు ఏకపక్ష నియంతృత్వం క్రింద పనుచున్నందున ఉద్యోగ బృందం పాలకవర్గ పార్టీ చెప్పుచేతల్లో ఉండవలసి వస్తుంది ప్రభుత్వంలో ఏ పనుల కాతలసి వచ్చినా డబ్బు, సిఫారసులు, కాంగ్రెసు పెద్దల, మంత్రుల హుకుంలు ఎక్కువగా పని చేస్తున్నాయి ప్రజాతంత్ర పాలనకు ఇట్టి పరిపాలనా యంత్రం అటంకంగా ఉందని అనుభవం రుజువు చేస్తున్నది

ఇందువలనే ప్రభుత్వాధికారంలో వికేంద్రీకరణ జరగాలనీ, పరిపాలనా యంత్రాన్ని ప్రజాతంత్ర మెయర్చాలని, స్థానిక స్వపరిపాలనను హెచ్చు రంగాలకు విస్తరింపజేయాలని ప్రజలు కోరుకున్నారు. ఈ ప్రజాతంత్ర కోర్కెను కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరుస్తున్నది కాని ప్రభుత్వం స్థానిక సంస్థలకు హెచ్చు అధికారాలను, స్వాతంత్ర్యాన్ని ఇవ్వడానికి బదులు ఉన్న వాటిని కూడ తుంచి వేస్తున్నది పూర్వపు ఆంధ్రరాష్ట్రం జిల్లాబోర్డులను రద్దుచేసి ఏండ్లతరబడి స్పెషల్ ఆఫీసర్లద్వారా పనులను సాగిస్తున్నది పంచాయితీబోర్డులకు బహిరంగ ఎన్నికలు జరిపిస్తూ రహస్య బ్యాలెటువిధానం అనేప్రాథమికహక్కును భంగపరుచుతున్నది ఎన్నికల్లో అధికారులు పోటీ పంచాయితీ బోర్డులను పరోక్షంగా ప్రభుత్వం చెప్పుచేతల్లో పెట్టుకుంటూంది ప్రతిపక్షపార్టీల అభ్యర్థుల నడుపబడే స్థానిక సంస్థలకు గ్రాంటులు ఇవ్వక కొన్ని సందర్భాలలో వాటిని రద్దుచేసి ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతూంది తెలంగాణాప్రాంతంలో నామినేషన్ పద్ధతిద్వారా మైనారిటీగా వున్న కాంగ్రెసును మున్సిపాలిటీలు, డౌన్ కమిటీలు, పంచాయితీ బోర్డులలో మెజారిటీ పార్టీగా మారుస్తూంది కొన్ని సెలలక్రితం ప్యాసుచేయబడి కొంత అభివృద్ధి కరంగానున్న గ్రామ పంచాయితీ చట్టాలను ఇంతవరకు అమలులో పెట్టకుండా తుంగలోతొక్కుతూంది ఎన్నో బోడిన జిల్లాబోర్డులు తెలంగాణాలో ఇంతవరకు ఏర్పడనేలేదు

కాబట్టి మన రాష్ట్రంలో ప్రజాతంత్ర వ్యవస్థను మరింత విస్తృతం చేయడానికి, పటిష్టం గావించడానికి కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుంది స్థానిక సంస్థలకు ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వాలనీ, పార్లమెంటు నుండి గ్రామపంచాయితీలవరకు ఎన్నికల పరిపాలన ఓటింగులో రహస్య బ్యాలటు పద్ధతిద్వారా జరపాలనీ, దామాషా పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతుంది రెండవ పంచవర్ష ప్రణాళిక నిభాసుచేసినట్టు భూసంస్కరణలు మున్నగునాటి నిర్వహణలో పంచాయితీ బోర్డులకు అధికారం వుండాలని కోరుతుంది స్థానికసంస్థలు జాతీయ విస్తరణకేంద్రాలు, తదితర సామాజిక పథకాలు ప్రణాళికలను నిర్వహించేటట్లు అధికారాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ కోరుతుంది

ప్రభుత్వ పరిపాలనా యంత్రంలో వున్న లంచగొండితనాన్ని బంధుప్రీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని అనవసర శాలయాపనను నిర్మూలించాలి గ్రామకరణాలు, మున్సిఫ్‌ల (పటేళ్లు, పట్వారీల) వంశపారంపర్య హక్కును రద్దుచేసి, ఇతర ఉద్యోగులవలెనే వీరిని కూడ నియమించాలి జనాభాలోని వ్యత్యాసాలను తగ్గించి ఉద్యోగుల జీతాలకు, ఇతరుల ఆదాయాలకు గరిష్ట పరిమితి ఏర్పరచాలి పోలీసులకున్న అరెస్టు అధికారాలను తగ్గించాలి పోలీసు నిర్బంధవిధానాన్ని అరికట్టాలి పౌరసత్వహక్కులకు భంగం కల్గించే చట్టాలను, పెక్కు నియమాలను రద్దుచేయాలి

గ్రామాల్లో భూస్వాములు ప్రజలపైన, ప్రజా సంఘాలపైన ప్రతిపక్ష పార్టీలపైన జరిపే దౌర్జన్యాలను అరికట్టాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది

1946 - 50 సంవత్సరాల మధ్య కాలంలో తెలంగాణాలో సాగిన రైతాంగ పోరాటంలో పాల్గొన్న కార్యకర్తలు ఇంకా 50 మంది జైళ్లలో మగ్గుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావసందర్భంలో హైదరాబాదు ప్రభుత్వం రాజకీయ ఖైదీలను విడుదలచేస్తామన్న వాగ్దానాన్ని భంగపరచింది కమ్యూనిస్టుపార్టీ యీ రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని కోరుతుంది

ప్రభుత్వ విదేశాంగ, అంతరంగిక విధానాలు

నెహ్రూ ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ హృదయపూర్వకంగా బలపరుస్తుంది అయితే, విదేశాంగ విధానంలో యీ వాటికి కొన్నిపరుగుల్లపై ప్రభుత్వం ప్రదర్శిస్తున్న తటపటాయింపు విధానం పోవాలనీ, సామ్రాజ్యవాదుల యుద్ధ కూటమి అయిన బ్రిటిష్ కామన్వెల్తు నుండి మనదేశం విడిపోవాలని కమ్యూనిస్టుపార్టీ డిమాండు చేస్తుంది

రెండవ పంచవర్ష ప్రణాళికలో భారీ పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని, ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో నిర్వహించడాన్ని, చిన్న పరిశ్రమలకు చేనేత వగైరా దేశీ పరిశ్రమలకు తగు సహాయం చేయడానికి చేయబడ్డ ప్రతిపాదనలను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుంది రెండవ ప్రణాళిక లక్ష్యాలు స్థూలంగా దూరి నప్పుడు అభ్యుదయకరంగానే వున్నా, వాటిని అమలు జరిపే విధానాన్ని, ముఖ్యంగా ప్రణాళికకు అవసరమైన ఆదాయపు మనరులను సమకూర్చడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటిస్తుంది

కాంగ్రెసులోను, వెలుపల సోషలిస్టు భావాల విస్తృత వ్యాప్తి ఫలితంగా సోషలిజమే తన లక్ష్యమనీ, సోషలిస్టు సమాజనిర్మాణానికి పూనుకుంటామని కాంగ్రెసు ప్రకటించింది ఇది నంతో మంచిదైన విషయమే కాని యీ లక్ష్యాన్ని అమలుజరిపే మాట అటుంచి, నేటి ఆర్థిక విధానంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదుల మన్న, గుత్తపెట్టుబడిదారీ సంస్థల మన్న ప్రాబల్యాన్ని రద్దుగావించడానికిగూడ కాంగ్రెసు పూనుకోడం లేదు

అంతేకాదు, చల్లపల్లి జమీందారు, మీనుమూరు రామచంద్రారెడ్డి లాంటి పెద్ద భూస్వామ్య వర్గాల యీనాడు కాంగ్రెసులో చేరారు ఇటువంటి పెత్తందార్ల భూస్వామ్యశక్తులు, గుత్తపెట్టుబడిదారీ శక్తులు కాంగ్రెసులో బలమైన స్థానాన్ని సంపాదించాయి అందువల్లనే కాంగ్రెసు చెప్పేలక్ష్యాలకూ ఆచరణకూ ఎంతో వైరుధ్యం గోచరిస్తుంది

రెండవ పంచవర్ష ప్రణాళికలో అవసరమైన మార్పులు చేయాలని కమ్యూనిస్టుపార్టీ పోరాడుతూనే, ప్రణాళికలో జేయాల్సిన విధానాన్ని, నేటి పురోభివృద్ధిని పెంపొందించే చర్యలను, ప్రజానుకూలమైన చర్యలను బలపర్చుతుంది కాంగ్రెసు అనుసరిస్తున్న అభివృద్ధినిరోధక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించి, వాటిని ఓడించడానికి అన్ని పార్టీలతోనూ వున్న ప్రజాతంత్రవాదుల్ని సమైక్య పరచడానికి, నిరంతరం కృషి చేస్తుంది

ఈ విధ్య కృషిలో కమ్యూనిస్టులతో పాటు ప్రజా సోషలిస్టులు, సోషలిస్టులు, తదితర ప్రజాతంత్రవాదులేకాక పాటు ఇటీవల కొందరు కాంగ్రెసు వాదులుకూడా తమకు తోచిన విధంగా పార్లమెంటులో జరుగుతున్న విషయాన్ని కమ్యూనిస్టు పార్టీ గమనించుతున్నది. ఇదే విధంగా దాదాపు ఇప్పటికంటే హెచ్చుగా ప్రజాతంత్ర ఉద్యమంలో పాల్గొని బలపరుస్తారని ఆశిస్తుంది

బలమైన ప్రతిపక్షం అవశ్యకత

ఇట్టి అభివృద్ధికరమైన కార్యక్రమాన్ని అమలు జరిపే మనరాష్ట్రం నేడున్న హీనస్థితి నుండి బయటపడి వ్యవసాయంగా, పారిశ్రామికంగా, సాంస్కృతికంగా ఎంతో ముందుకు పోతుంది, నేడు వృథాగా పడివున్న జల, ఖనిజ, వన సంపదలను వేలాభ్యుదయానికి ఉపయోగించ గలుగుతాం తెలుగుజాతం భారతదేశంలో అగ్రశ్రేణిలో నిలబడి ముందుకు సాగిపోగలదు

ఈ కార్యక్రమం కొరకు కమ్యూనిస్టుపార్టీ తదితర అభ్యుదయకర పక్షాలతో, గ్రూపులతో, వ్యక్తులతో, కలసి పోటీపరుగు పాటు పడుతూ వచ్చింది 1952 ఎన్నికలలో పూర్వపు ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణాలోను బలీయమైన ప్రతిపక్షంగా అవిర్భవించి, యీ కార్యక్రమాన్ని సాధించడానికి అశేష పోరాటాలు నడిపింది హైద్రాబాదు అసెంబ్లీలో ప్రతిపక్షమైన పి డి యఫ్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూ ప్రజల హక్కులకొరకు తీవ్రంగా కృషిచేసింది కాలదార్ల చట్టంలో అభివృద్ధికరమైన మార్పులు తీసుకురావటానికి ఇతర అభ్యుదయకర పక్షాలతో కలసిపోరాడింది కౌలాన్ల (పెస్టాటీల) సూఫీ కొరకు, బంచరాయి భూముల పంపకానికి, అడవులలో కోయ ప్రజల పోడు కొట్టుకున్న భూములను వారికి సంక్రమింప జేయటానికి పోరాడి సాధించింది పంచాయితీలల్లో మెజారిటీ పద్ధతిని రద్దు చేయించటానికి తీవ్రకృషిచేసిన ఫలితంగానే స్థానిక సంస్థల చట్టం ఇటీవలనే ప్యాసు చేయబడింది. పోలీసు సహాయంతో గూండా దళాలను ఉపయోగించి రైతు కూలీలపై ప్రయోగించే భూస్వాముల దాడిని ఎప్పటికప్పుడు శాసనసభలోను బయటను ఎదిరించి పోరాడుతూ వచ్చింది ఈ విధంగా ప్రజానీకం యొక్క హక్కుల రక్షణకు దీక్షతో కృషిచేసి అనేక విజయాలను సాధించింది.

ఇదేవిధంగా మద్రాసు రాష్ట్ర పథకాలను, ఆంధ్రరాష్ట్ర శాసన పథకాలను ప్రభుత్వం తెచ్చిన అనేక అభివృద్ధినిరోధక శాసనాలను, మన్నులను ఎదిర్చి పోరాడింది రాజాజీ మంత్రివర్గం భూమిశిస్తుపై సర్‌ఛార్జీ విధించుటకు, నీటి తీరువాను పెంచుటకు, బస్సుచార్జీలపై సర్‌ఛార్జీ వేయుటకు తెచ్చిన ప్రతిపాదనలను ఇతర అభ్యుదయ పక్షాలతో కలిసి ఎదిరించి ఓడించింది దీనదరిద్రులు హరిజనులు సాగుచేసుకొనే శివాయి జమీభూములను, బంజరు భూములను రాజకీయ బాధితుల పేరుతో కాంగ్రెసు వాదులకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఎదిరించి, అప్పటికి రద్దు చేయించింది ఆంధ్ర శాసనసభలో బంజరుభూములను వ్యవసాయ కూలీలకు పేదరైతులకు పంచాలనే తీర్మానాన్ని ప్రతిపాదించి గెలిపించింది జాగార్లను సాగర్ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రదర్శించిన ఉదాసీనతను, వ్యతిరేకతను ఎదిరించి దానిని సాధించుటకు గట్టి కృషిచేసింది ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు విశాలాంధ్ర స్థాపనకొరకు నిరాటంకంగా కృషిచేసింది పేదరైతులపైకెత్తు సూఫీకొరకు ఆందోళనచేసిన ఫలితంగా ప్రభుత్వం 10 రూపాయల శిస్తును మాఫీచేస్తామని వాగ్దానంచేయవలసివచ్చింది వెరవకుంటకు న్యాయమైన ధర ఇచ్చుటకు, యీజాం రైతులకు రక్షణ కలిగించేందుకు ఆందోళన గావించింది వ్యవసాయ కూలీలకు ఇండ్లస్థలాలు మంజూరు చేయడంలో జరిగే జాప్యాన్ని ఎత్తి చాలప్రాంతాలలో స్థలాలు మంజూరుకు కృషి చేసింది అవినీతి, లంచగొండితనానికి పోలీసు దౌర్జన్యాలకు వారితీసిన, పూర్తిగా విఫలమైన మద్యనిషేధం రద్దుకు ఆందోళన గావించింది నిరుద్యోగులై జీవనోపాధిని పోగొట్టుకున్న గీత కార్మికులయొక్క, స్టాకులు విడుదలగాక వృత్తి శిథిలమై ఆర్థిక బాధలతో పీడింపబడే చేనేత కార్మికుల యొక్క సమస్యలను బలపర్చి వాటిల్లోపాల్గొన్నది పుపాధ్యాయుల, చిన్నపుద్యోగుల హక్కుల రక్షణకు పోరాడింది.

ఈ విజయాలన్నీ కమ్యూనిస్టుపార్టీ బలమైన ప్రతిపక్షంగా ఉంటూ ఇతర అభ్యుదయకామక పక్షాలతో కలసి ప్రభుత్వంయొక్క అభివృద్ధి నిరోధక చర్యలను అడుగడుగునా ఎదిరించి పోరాడటం మూలాన సాధ్యమైనవి ఇట్టి బలమైనప్రతిపక్షంలేనిచోట్లేగదా పైండిలా ప్రభుత్వపక్షంయొక్క ప్రజావ్యతిరేక, అభివృద్ధినిరోధక చర్యలన్నీ సాగిపోగలవని ఆంధ్ర శాసనసభ చరిత్రయే రుజువుచేస్తుంది 1955 ఎన్నికలతర్వాత ప్రతిపక్షం బలహీనపడటం మూలంగా, రాజాజీ, ప్రకాశం మంత్రివర్గ హాయామలలో ఓడింపబడిన పన్నులన్నీ తిరిగి విధించబడటం, బంజరు భూముల పంపకాన్ని ఆపుచేయటం, కూలీలుసాగుచేసుకొనే బంజరు భూములల్లో కొంతభాగాన్ని బహిరంగ వేలానికి పెట్టడం, ఎంతోకాలంనుండి పేదలు సాగుచేసుకొనే బంజరు భూములను రాజకీయ బాధితుల పేరుతో కాంగ్రెసు వాదులకు కట్టబెట్టడం మున్నగు ప్రజావ్యతిరేక చర్యలన్నీ నిరాటంకంగా సాగిపోతున్నాయి ఇట్టి విధానాలను అరికట్టుటకు, పైన వివరింపబడిన అభ్యుదయ కార్య క్రమాన్ని అమలు జరుపుటకు, ఈ ఎన్నికలలో కాంగ్రెసును అత్యధిక స్థానాలలో ఓడించుటకు కమ్యూనిస్టు పార్టీ ఇతర అభ్యుదయకర పక్షాల అభ్యర్థులు గెలుపొందుటకు ఆ విధంగా బలీయమైన ప్రతిపక్షం ఆంధ్రప్రదేశ్ శాసన సభలోను, పార్లమెంటులోను ఏర్పడుటకు కృషి చేస్తుంది

తమ కోర్కెలను, ఆశయాలను బలపరుస్తూ పోరాడే ప్రజాతంత్ర ప్రతిపక్షంయొక్క అవసరాన్ని ప్రజలు గుర్తించగలరని కమ్యూనిస్టుపార్టీ ఆశిస్తుంది ఇట్టి ప్రతిపక్షంయొక్క అవసరతను అభ్యుదయ భావాలు గల కాంగ్రెసువాదులు సహితం గుర్తిస్తున్నారు కాంగ్రెసుపార్టీలో వాంఛిత్వం ఏ విధంగా అభ్యుదయకర విధానాలకు నీళ్ళు మరుగుతూ గుత్త పెట్టబడిదారీ భూస్వామ్యశక్తులకు అనుకూలమైన విధానాలు అనుసరిస్తోందో గ్రహించిన మీద బలీయమైన ప్రతిపక్షం ఉండటం కాంగ్రెసులో తామ సాగించే పోరాటానికి తోడ్పడగలదని ఆశిస్తున్నారు ప్రతిపక్షంయొక్క అవసరతను గూర్చి కొంతమంది ప్రముఖ కాంగ్రెసువాదులే బహిరంగంగా ప్రకటించుటం యీవిషయాన్ని రజువుచేస్తున్నది. మాటల్లో అంగీకరించిన సోషలిజాన్ని చేతల్లోకూడ అమలు జరపడానికి ఇది అవసరమనీ, యీవిధంగా ప్రజాతంత్ర శక్తులు సోషలిస్టుశక్తులు బలపడగలవని ఆశిస్తున్నారు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఆశిస్తున్న విధంగానే బలీయమైన ప్రజాతంత్ర ప్రతిపక్షాన్ని ఏర్పర్చడానికి, ఇందుకు అవసరమైన వామపక్షాల ఐక్యతను, యితర ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను సాధించడానికి కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తుంది

ఈ దృష్టితోనే కమ్యూనిస్టుపార్టీ తెలంగాణా ప్రాంతంలో ఇతర అభ్యుదయకర పక్షాలు, వ్యక్తులతో కూడిన ప్రజాతంత్ర ఐక్య సంఘటన (పి డి యఫ్) లో ఒకభాగంగా ఎన్నికల్లో పాల్గొంటున్నది

టెండర్లు నోటీసు

నాగార్జునసాగర్ డాం

ఈ దిగువన పేర్కొనబడిన పెండింగు పనులకు కాంట్రాక్ట్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి గుంటూరు జిల్లా, నల్గొండ తాలూకా దక్షిణ విజయపురి పోస్టులో కుడి కాలువ కట్టలపనున్న వారి ఆఫీసులో తి 1-2-1957 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరవబడును

15-1-57 నుండి 25-1-57 వరకు పెట్టు 18 రు 5-1-8 చొ॥న చెల్లించి టెండరు ఫారములు మిగిలిన వివరములు పొందవచ్చును

పనిపేరు, మూడ్లనుండి జానుపాడు కలపోడ్డు 3/4, 4/8 మైళ్ల మధ్య డైవర్షన్

ఎస్టిమేటు మొత్తం రు 1250/

పని పూర్తికావలసిన కాలం నోటు అప్పగించిన తర్వాత 2 మాసములు,

కాంట్రాక్టు పద్ధతి K 2

పి టి మల్లారెడ్డి

ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

నాగార్జునసాగర్ డాం

సూత్రాశ్రమ ప్రచురణలు

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి రచనలు

సూత్రాశ్రమం	ప్రథమాశ్వాసం	122 పేజీలు	1	8	0
	ద్వితీయాశ్వాసం	96 పే	1	4	0
	తృతీయాశ్వాసం	156 పే	1	12	0
	చతుర్థాశ్వాసం	192 పే	2	0	0
వివాహవిధి		24 పే	0	4	0

(పోస్టేజి అదనం)

ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ - 2

పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాద్

మురిపెమైన 3 వారం!

శ్రీ క్రమ్ వారి

భక్త మార్కండేయ



నిర్మాత, దర్శకుడు బి. యస్. రంగా

శ్రీలక్ష్మి	- విజయవాడ	వెంకటేశ్వర	- తెనాలి
అశోక్	- విజయనగరం	న్యూ టాకీ	- నెల్లూరు
సెలెక్టు	- విశాఖపట్టణం	జయలక్ష్మి	- ఒంగోలు
ప్యాలెస్	- కాకినాడ	మినర్వా	- పెనుగొండ
జయా	- రాజమండ్రి	రాధాకృష్ణ	- కర్నూలు
సరస్వతి	- గుంటూరు	ప్రభాకర్	- ఆదోని

★

సంక్రాంతి విడుదల

మినర్వా - బందరు సరస్వతి - గూడూరు

రాజగోపాల్ - రామచంద్రపురం

నేడే తప్పకుండా చూడండి!

నవయుగ

సహకార వ్యవసాయ విధానంపై ప్రభుత్వం గొడ్డలి పెట్టు

లంక భూముల వేలంపాట పద్ధతిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సదస్సు తీర్మానం

(విశాలాంధ్ర విలేఖరి)

కంచర్లపాలెం, జనవరి 10

సహకార వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపున వాగ్దానాలు చేస్తున్నాయి మరోవైపునలంకభూములలో మూడవపంతును వేలంపాటవేసే విధానాన్ని అవలంబించి ఆంధ్రదేశంలో సుమారు 67 వేల ఎకరాల లంకభూములను, తదితర బంజరు భూములను సాగుచేస్తున్న వ్యవసాయకూలీల సహకార సంఘాలను ప్రభుత్వం దెబ్బతీస్తోందని నిరసిస్తూ ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ సదస్సు నేడు తీర్మానించింది.

వెంటనే ఈ వేలంపాట పద్ధతిని రద్దుచేసి ఈ భూములనుకూడా సహకార సంఘానికియిచ్చి, పట్టాలు యివ్వాలని సదస్సు కోరింది

తీర్మానం యీవిధంగా ఉంది

ఆంధ్ర ప్రభుత్వం 1955 సెప్టెంబరులో మొత్తం ఆంధ్రలోని 180 వేల ఎకరాల లంకభూములలోమూడవ పంతును పశుగ్రాసానికి మినహాయిస్తూ ఒక జీవో జారీ చేసింది గత సంవత్సరం ఈ ఉత్తరవును అమలుపరచింది చిరకాలంగా లంకభూములను సాగుచేస్తున్న వ్యవసాయకూలీ సహకార సంఘాలు, కౌలుదార్ల సహకార సంఘాలు, వెనుకబడిన జాతుల సహకార సంఘాల చేతుల్లోని భూములను మూడవపంతు వేలంపాటపెట్టి వ్యక్తులకు అప్పజెప్పింది దీనితో కొన్ని సొసైటీలకు మూడవపంతు భూమి కొన్నింటికి సగం భూమి, మరికొన్నింటికి పూర్తిభూమి కూడా పోయింది

యదార్థంచూస్తే లంకభూములలో పశుగ్రాసానికికొరతలేదు గడ్డిలంకలు, పుల్లరి లంకలనే పేరుతో చేరువుంటాయి అయినప్పటికి గ్రామాలలోని భూస్వాముల వత్తిడికి లొంగి వుద్దేశ్యపూర్వకంగా ఈ మూడవపంతు భూమి వేలంపాటపెట్టి పేద ప్రజల సహకారపద్ధతిని సాగుచేసుకొంటున్న విశ్వాసాన్ని దెబ్బతీసింది

వేలంపాటలో పాడుకొన్న భూములలో పశువులమేత పండిస్తున్నారంటే అదీలేదు వాటిలో భూస్వాముల పంటలు పండించుకొంటున్నారు

ప్రజాందోళనకు ప్రభుత్వ పెడచెవి

మూడవపంతును వేలంపాట పెట్టే పద్ధతిని అరికట్టేయాలని వ్యవసాయకూలీ సహకార సంఘాలే ఆ భూములను యివ్వాలని రైతుకూలీ, తదితర ప్రజా సంఘాలు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఆందోళన చేసినా ప్రభుత్వం పెడచెవిని పెట్టింది

ఇరవరకు ఎకరానికి రు 2-12-0 మొదలు 11-0-0 వరకు ఉన్న శిస్తులు వేలంపాట పద్ధతులవల్ల పోటీలు పెరిగి రు 250/- మొదలు రు 300/- వరకు చెల్లించవలసి వస్తున్నది ఇంతే కాచ్చుకోవటానికి భూస్వాములు, ధనికరైతులు మాత్రమే వేలంలో పాడుకోగల్గుతున్నారు వ్యవసాయకూలీ సహకార సంఘాలు భూస్వాములతో పోటీపడుతే లంకభూములను కోల్పోతున్నారు 'ఈ వేలంపాట పద్ధతి సహకార వ్యవసాయ విధానంపై దెబ్బతీసే విధానమని, దీనివలన స్పష్టంగా దళారులు పెరుగుతోంది ఇందువల్ల ప్రజల్లో వ్యవసాయ కూలీ సదస్సు నిరసన తెలియజేస్తూ వెంటనే యీ దిగువన చర్యలను తీసుకోవాలని కోరుతోంది

ప్రభుత్వం సత్వరం తీసుకోవాల్సిన చర్యలు

1 మూడవపంతు లంకభూములను వేలంపాటవేసే ఉత్తరువును వెంటనే రద్దుచేసి ఆ భాగాన్నికూడా ఫీల్డు లేదు సొసైటీలకే యివ్వాలి (2) మూడు సంవత్సరాల సగటు రేటును సొసైటీలపద్ద వసూలుచేసే పద్ధతిని రద్దు చేసి లంకభూములు ప్రక్కనే వున్న రైత్వారీ పట్టా భూముల రేటును లంకభూములకు కూడా కట్టి వ్యవసాయకూలీ సహకార సంఘాలకు, కౌలుదార్ల సహకార సంఘాలకు, దళితజాతుల సహకార సంఘాలకు యివ్వాలి (3) సొసైటీల లంకభూముల నుండి వసూలు చేసే శిస్తుగా రూపాయికి 0-5-3 చొప్పున వసూలు చేసే పద్ధతులను రద్దుచేయాలి (4) సొసైటీల కిచ్చిన లంక భూములలో వ్యాపార పంటలను పండించరాదనే నిబంధనను రద్దు చేయాలి (5) సొసైటీలకిచ్చే లంకలకు ఇంతవరకు వసూలు చేసే మూడవ పంతు ధరావతును రద్దుచేయాలి లేదా ధరావతును అదిగో విచక్షణను రెవెన్యూ ఉద్యోగులకు లేకుండాచేయాలి (6) గ్రామంలో వ్యవసాయకూలీ సహకారసంఘం, కౌలుదార్ల సహకారసంఘం, దళిత జాతులసహకారసంఘం ఉండగానికి పోటీగా అక్కడ కొత్తగా ఏర్పడిన సొసైటీని రిజిస్టరు చేయకూడదు లేగడ సొసైటీలలోనే కేళ్చుకోవాలి (7) వలదైన మొదటి సంవత్సరాలనుండి తమ యాజమాన్యం శక్తిని ధారపోసి బంజర్లుగా పడిఉన్న లంకలను అభివృద్ధిలోకి తీసుకొనివచ్చినవేదరైతుల వ్యవసాయ సహకార సంఘాలకే లంక భూములను యిచ్చి అమ్ముకోవానికి హక్కులేకుండా పట్టాలు యివ్వాలి

తీర్మానంపై చర్చలు

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ మూకిని బసవపున్నయ్యగారిలా అన్నారు

సహకార వ్యవసాయాన్ని ప్రోద్బలం చేయాలని ప్రభుత్వం చెబుతోంది ఎడాపెడా లంకలను వేలం చేయాలంటోంది ఈ వేలంపద్ధతి ఆచరణలో సహకార వ్యవసాయ విధానాన్ని దెబ్బతీస్తోంది ప్రభుత్వం స్థానికి భూస్వాముల వత్తిడికి లొంగి ఈ పద్ధతి అవలంబించింది మేము తమర్యా ఈ సమస్యపై ప్రభుత్వం పద్దకు రాయబారం పెట్టాము ఈ సంవత్సరం ఈ పద్ధతి మార్చడానికి వీలులేదనీ, వచ్చే సంవత్సరం ఆలోచిస్తామనీ అన్నారు కేంద్ర మంత్రులకు మెమొరాండం అందజేశాంకాని దానికి సరియైన సమాధానంలేదు పశుగ్రాసం పెరుగుతుందని అందుకే ఈ మూడవపంతు వేలంపాట లేస్తున్నామని ప్రభుత్వం అంటోంది పశుగ్రాసం పెరుగుతుందని సొసైటీలకే చెప్పవచ్చునుగదా వేలంలో పాటపాడిన వాడు పశుగ్రాసం వేస్తారని నమ్మకం ఏమిటి? 38 గ్రామ శాసన సభ్యులు ఈ వేలంపాట ఉత్తర్వును రద్దు చేసుకోవాలని కోరారు కాని ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. ఈ సమస్య కొద్దిమందికి చెందిన సమస్యగా చూడక సహకార పద్ధతులను బలపరచాలనే దృష్టితో చూచి ప్రజా ప్రయోజనం నిర్మించాలి

శ్రీగోకరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 21 వేల ఎకరాలు సొసైటీల క్రింద ఉన్నాయనీ, వేలంపాటలు పాడిన భూస్వాములు దొరలూ, పెనుమూడి మొదలైన గ్రామాల్లో అది భూస్వామ్యపరచమునే పంటలు ఎత్తుకొని పోయారనీ అన్నారు పశుగ్రాసం అనేది ఒక సాకుమాత్రమేననీ, భూస్వాములకు ఈ భూములను కట్టబెట్టడమే ప్రభుత్వోద్దేశ్యమని అన్నారు

రాజోలు శాసన సభ్యుడు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఈ వేలంపాట పద్ధతి సహకార వ్యవసాయంపై గొడ్డలిపెట్టు అన్నారు రాష్ట్రంలో 899 వ్యవసాయ కూలీ సహకార సంఘాలు 77 వేల మంది సభ్యులతో పనిచేస్తూ 67 వేల ఎకరాల భూమిని సాగుచేస్తున్నారనీ, సుమారు 4½ లక్షల రూపాయల శిస్తు చెల్లిస్తున్నారనీ అన్నారు వేలంపాట పద్ధతివలన కొన్ని సొసైటీలకు భూములన్నీ పోయాయని అన్నారు అందుచేత ఈ వేలంపాట పద్ధతి రద్దు చేయాలనీ, మూడుసంవత్సరాల సగటు శిస్తు రద్దుచేసి శ్యాంతుమైన రేటు నిర్ణయించాలన్నారు

గుంటూరుజిల్లా ప్రతినిధి శ్రీ కుసుమంచి గోవిందయ్యగారు మాట్లాడుతూ లంకభూములను కాళ్ళకు ఇచ్చే సమయంలో అధికారులు లంచాలు తీసుకుంటున్నారన్నారు లంకభూములను దీర్ఘకాల కాళ్ళికివ్వాలన్నారు

కృష్ణాజిల్లా ప్రతినిధి శ్రీ కంజి రామారావుగారు మాట్లాడుతూ లంకభూములను భూస్వాముల కివ్వకూడదనీ, అన్నీ సొసైటీలకు యివ్వాలనీ అన్నారు

పశ్చిమ గోదావరిజిల్లా ప్రతినిధి పార్లమెంటు సభ్యుడు శ్రీ కోండ్రు సుబ్బారావుగారు మాట్లాడుతూ ఫీల్డు లేదు సొసైటీలను ప్రజాస్వామిక పద్ధతులలో పనిచేయించాలనీ సొసైటీలకే పట్టాలివ్వాలనీ అన్నారు

పశ్చాత్తరం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

మధ్యప్రాచ్య విధానాన్ని బలపరచమని విజ్ఞప్తి

అమెరికా కాంగ్రెసు ఉభయసభల సంయుక్త సమావేశంలో ఐసెన్‌హోవర్

వాషింగ్టన్, జనవరి 10

అమెరికా కాంగ్రెసు ఉభయ సభల సంయుక్త సమావేశంలో నేడు అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రసంగిస్తూ తన మధ్యప్రాచ్యవిధానాన్ని సమర్థించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆయన ఇల్లా అన్నారు,

"ఇది చాలా ప్రధానం ప్రపంచ శాంతి భద్రతల రక్షణ కిది చాల ముఖ్యం"

కమ్యూనిస్టు ఆక్రమణను అరికట్టానికి అవసరమయితే పై న్యాయలను పంపేటందుకూ, వచ్చే రెండేళ్ళలో మధ్యప్రాచ్యంలో పరిస్థితుల్లో జాలర్ల ఆర్థికసహాయం ఇచ్చేటందుకూ తనకు అధికారం కావాలని ఆయన అడిగారు దానివలన మధ్యప్రాచ్యంలోని మూలసమస్యలకు నిర్మాణాత్మకమైన, చిరస్థాయి అయిన పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు

"గొప్ప సైనిక బలం వున్న సామ్రాజ్యవాద నియంతృత్వ విధానం" స్వతంత్ర రాజ్యాల శాంతి భద్రతలకు బహు ప్రమాదకరంగా వుందనీ, దాని నుంచి అమెరికా ఇతరులు సహకారం వున్నప్పుడు తప్ప ఒంటరిగా ఆత్మరక్షణను సైతం చేసుకోలేదనీ ఆయన అన్నారు

సోవియట్‌తో అట్లాంటిక్ కూటమి ఒప్పందం

గైట్‌స్కెల్ సూచన

కేంబ్రిడ్జి, జనవరి 10

మసాచుసెట్సు రాష్ట్రంలోని కేంబ్రిడ్జిలో బ్రిటిష్ లేబర్ పార్టీ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలు సోవియట్‌తో ఒక రక్షణ ఒడంబడికచేసుకొని జర్మనీనుంచీ, తూర్పు యూరపు రాజ్యాలనుంచీ సైన్యాలను తీసేసేటట్లు ఒప్పించాలన్నారు

రష్యనులు తూర్పు యూరపు రాజ్యాలలో రాజకీయమైన ఇబ్బందులకు గురిఅవుతున్నారనీ, అందుచేత రక్షణకు హామీయిస్తే ఆ రాజ్యాలనుంచి తమసేనల్ని తీసుకుపోతామనీ గైట్‌స్కెల్ వాదం

మధ్య ఆఫ్రికా సమాఖ్యలో వర్ణవివక్షన్న బ్రిటిష్ బలగాలు కార్యదర్శి లెన్నాక్స్‌బాయ్డ్ తన పర్యటనను రద్దు చేసుకుని, లండన్ వెళుతున్నారు

స్వాతంత్ర్య సిద్ధికై పోరాటం

తుదివరకు కొనసాగుతుందని ఆల్జీరియా జాతీయ సంస్థ ప్రకటన

పారిస్, జనవరి 10

అల్జీరియాకు స్వాతంత్ర్యం లభించేవరకూ అల్జీరియాప్రజ ఆయుధాలు దింపదని అల్జీరియా జాతీయసంస్థ ప్రకటించింది

ఆ సంస్థవారు నిన్న ప్రకటించిన ఒక కరపత్రంలో ఇల్లాగుంది

"ప్రజలకు దిగువన వినయాలమీద హామీ లభించినట్లే జాతీయ విముక్తి సైన్యం ఆయుధాలు దించుతుంది

1 అల్జీరియాకు స్వాతంత్ర్యం,

2 అల్జీరియానుంచి ఫ్రెంచి సేనలతొలగింపు,

3 అల్జీరియను ఖైదీల విడుదల,

4 సార్వజనిక వోటింగుతో రాజ్యాంగసభ ఎన్నికలను నిర్వహించేటందుకు ఫ్రాన్సు సైన్యాలు ఏర్పాటు"

గుంటూరుజిల్లా పార్లమెంటు నియోజకవర్గాలు

తాలూకా కిమ్యూనిస్టు కమిటీ సభ్యుల సంయుక్త సమావేశాలు

విజయవాడ, జనవరి 11

గుంటూరు జిల్లా శాసనసభ పార్లమెంటు నియోజకవర్గ పరిస్థితినిగురించి చర్చించేందుకు తెనాలి, బాపట్ల తాలూకాల కమ్యూనిస్టుకమిటీ సభ్యుల సంయుక్త సమావేశం యీనెల 13 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బాపట్లలో జరుగుతుంది

ఒంగోలు నియోజకవర్గం

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ సమస్యలను గురించి చర్చించేందుకు ఒంగోలు, పర్చూరు, వినుకొండ తాలూకాల కమ్యూనిస్టు కమిటీ సభ్యుల సంయుక్త సమావేశం యీనెల 18 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చీరాల పేటలో జరుగుతుంది

జిల్లాకమిటీ సమావేశం

ఎన్నికల సమస్యలగురించి చర్చించేందుకు గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీనెల 15 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు గుంటూరులోని జిల్లాకమిటీ ఆఫీసులో జరుగుతుంది

మూడుజిల్లాలో జరగబోయే బి రాన నాకలు పోర్టుపయిన్‌లో ఎనిమిది రోజులకు ఆన నాకలను పైకి లేవనెత్తాయి

నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటులో 85-2-55 నెంబరుపై పబ్లిక్‌హెల్త్ ట్రేసర్ (పరుగుపెట్టు పోస్టు)గా పని చేయుటకు అర్హతగల అభ్యర్థులనుండి 15-2-57 తేదీలోగా దరఖాస్తులు చేసికొనుటకు తేదీనట్లు తరఖాస్తులు కోరబడుచున్నవి

అర్హతలు జామెట్రికల్ డ్రాయింగ్, బిల్డింగ్ డ్రాయింగ్, ఎస్టిమేటింగ్, ఫ్రీహాండ్ ఔట్‌లైన్ మరియు మోడల్ డ్రాయింగులలో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలో లోయర్ గ్రేడ్ పాస్ అయివుండవలెను

(సం) వై గురురెడ్డి,

కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు

విజయవాడ మునిసిపాలిటీ 10-1-57

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసుకున్న, బోర్డు అధీనంలో క్రిందనున్న పాఠశాలయందు ఉపయోగమునకు నున్న 1957-58 సంవత్సరమునకు పాఠశాలకు (1) స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు, (2) ముద్రణ పనులు చేయుటకు, కృష్ణాజిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరు వారికి అడ్రసు చేయబడి, సీలు చేయబడిన టెండర్లు అందుకు నిర్ణయించబడిన ఫారములో 28-1-1957 సాయంకాలం 4 గంటల వరకు కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసులో తీసికొనబడును టెండరు మరకులు ఇతర వివరములు టెండరు ఫారములో సప్లయి చేయబడును టెండరు ఫారము ఒక్కొక్కటి రు. 3/-లు ఖరీదు సరకు సొమ్ము మరియాద్దు చేసినగాని, స్వయముగా చెల్లించినగాని టెండరు ఫారము పొందవచ్చును

సం॥ వి ఎ ఆదినారాయణరెడ్డి

ఫర్ స్పెషల్ ఆఫీసరు

కృష్ణాజిల్లా బోర్డు 10-1-57

సంక్రాంతికి ప్రత్యేక కానుక

నేడే విడుదల

విజయవాడ - శేష్ మహల్‌లో

మ్యాటినీతో ప్రారంభం రోజూ 3 ఆటలు

"జన్మతః భగద్విశ్వాసి సంఘ దౌష్ట్యంవల్ల బందిపోటుగా తయారౌతాడు కాని పురాకృత సుకృతంవల్ల తిరిగి పాండురంగ విఠలుని పరమభక్తుడుగా మారిపోతాడు"

పరమభాగవతోత్తముడు నామదేవుని జీవిగాథ

డి కె ఫిల్మ్స్‌వారి

'పాండురంగ మహిమ'

(పతితపావన్)

(తెలుగు కామెంటరీతో)

కారణం

సప్రూ, సులోచన, లలితాపవర్, ఉల్లాస్, సులోచనచటర్జీ, జీవన్, బిపిన్‌గుప్త, బేబీనాజ్

అతిత్వరలో

శ్రీకృష్ణా - రాజమండ్రి సాగర్ - మచిలీపట్నం

న్యూ బాంబే - గుంటూరు

— చిత్రారిలీజ్

శ్రీ కృష్ణమీనన్‌పై కొన్ని పత్రికల్లో వింత వార్తలు

ప్రధానమంత్రి సెక్రటేరియట్ నుండి ఖండన

న్యూఢిల్లీ, జనవరి 10 స్వీడిష్‌లాయిడ్‌ను మాత్రమే కలుసుకొన్నారు

అంతర్జాతీయ వ్యవహారాల్లో శ్రీ కృష్ణమీనన్ ప్రస్తుతం నిర్వహించే బాధ్యతలలో మార్పు చేసే ఉద్దేశ్యం ప్రధాన మంత్రికి లేదని నేడు ప్రధాన మంత్రి సెక్రటేరియట్ ప్రతినిధులు తెలియజేశారు

బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాధికారులకు శ్రీ కృష్ణమీనన్ అంటే గిట్టదంటేదనీ, అందువలన శ్రీ కృష్ణమీనన్‌ను అంతర్జాతీయ బాధ్యతలనుండి తప్పించి, ఆయనకు స్వదేశంలో పోటీ మంత్రిత్వశాఖను వొప్పగించడానికి ప్రధాని నెహ్రూ నిశ్చయించుకొన్నారని ఇటీవల కొన్ని స్వదేశ, విదేశ పత్రికలు ప్రచారంచేశాయి

ఇటీవల కొన్ని సొసైటీలకు భూములన్నీ పోయాయని అన్నారు అందుచేత ఈ వేలంపాట పద్ధతి రద్దు చేయాలనీ, మూడుసంవత్సరాల సగటు శిస్తు రద్దుచేసి శ్యాంతుమైన రేటు నిర్ణయించాలన్నారు

గుంటూరుజిల్లా ప్రతినిధి శ్రీ కుసుమంచి గోవిందయ్యగారు మాట్లాడుతూ లంకభూములను కాళ్ళకు ఇచ్చే సమయంలో అధికారులు లంచాలు తీసుకుంటున్నారన్నారు లంకభూములను దీర్ఘకాల కాళ్ళికివ్వాలన్నారు

కృష్ణాజిల్లా ప్రతినిధి శ్రీ కంజి రామారావుగారు మాట్లాడుతూ లంకభూములను భూస్వాముల కివ్వకూడదనీ, అన్నీ సొసైటీలకు యివ్వాలనీ అన్నారు

పశ్చిమ గోదావరిజిల్లా ప్రతినిధి పార్లమెంటు సభ్యుడు శ్రీ కోండ్రు సుబ్బారావుగారు మాట్లాడుతూ ఫీల్డు లేదు సొసైటీలను ప్రజాస్వామిక పద్ధతులలో పనిచేయించాలనీ సొసైటీలకే పట్టాలివ్వాలనీ అన్నారు

పశ్చాత్తరం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

బదిలీచేయబడ్డ ఉద్యోగులు

అదనంగా నెలజీతం మంజూరు

హైద్రాబాద్, జనవరి 10

రాష్ట్రాల పునర్విభజనం కారణంగా ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి బదిలీ అయిన ప్రభుత్వ ఆఫీసులకు పెట్టవలసిన ఒక నెలజీతాన్ని చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

అయితే ఈ నిర్ణయం నెలకు రెండు వందల రూపాయలకు అంతకు తక్కువ జీతంగల ఆఫీసులకు మాత్రమే వర్తిస్తుంది

ఈ నిర్ణయాన్ని ఈ నెల పాయంత్ర జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకొన్నారు

ఈ నిర్ణయాలవల్ల దాదాపు నాలుగు వేల అయిదువందల ఆఫీసులు లాభపడతారని తెలుస్తోంది

కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ సహాయం

కరాచీ టైమ్స్ వార్త

కరాచీ, జనవరి 10

భద్రతాసమితిలో కాశ్మీర్‌పైతీర్మానాన్ని అమెరికా ప్రతిపాదించినా, ప్రతిపాదనలలో అమెరికా కూడా పుచ్చుకొనినా దానిని పూర్తిగా పరిష్కరించినట్లే అవుతుందనీ బ్రిటన్ కూడా ఆ తీర్మానాన్ని బలపరుస్తుందని తమకు విశ్వసనీయంగా తెలిసిందని కరాచీ టైమ్స్ తన లండన్ విలేఖరి వార్తను ప్రకటించింది

సంపాదకవర్గం: మద్దూరి చంద్రశేఖరరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి, ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ -2